క్లుప్తంగా

ఏపీ బీసీ వెల్ఫేర్ జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మంగమ్మ

నరసరావుపేట: ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ జేఏసీ పల్నాడు జిల్లా మహిళ అధ్యక్షురాలుగా రొంపిచర్ల మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు టి.మంగమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా రావూరి కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు నియామకపత్రాలను వారికి అందజేశారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు దేవళ్ల వెంకటేశ్వరావుకు వారు తమ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జిల్లా కమిటీలో అన్ని కులాల వారికి సముచిత స్థానం కలిపించి జిల్లా కార్యవర్గాన్ని బలోపేతం చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి శ్రీనివాస్‌సింగ్, ఉపాధ్యక్షులు డి.కాశిం పిరా, కోశాధికారి లటిక రాంబాబు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

నాదెండ్ల: సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. గణపవరంలో రెండోరోజు వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, పిల్లి సాగర్‌బాబు, నాయకులు కాటా వెంకటేశ్వర్లు, అయితా శ్రీనివాసరావు, బొప్పూడి రామారావు, తాళ్లూరి ప్రభుదాసు, భీమయ్య, ఆముదాలపల్లి అంజి, గొర్రెపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రహంతుల్లా, నాగ య్య, శంకరరెడ్డి, సొంగా వెంకటేష్, అధికారి వెంకటేష్, సుబ్రహ్మణ్యం, సోంబాబు, గంగులు, వెంకన్న, పోతురాజు పాల్గొన్నారు.

బీసీల సత్తా చాటాలి

వినుకొండ(నూజెండ్ల): బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాజకీయంగా 50 శాతం చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చి బీసీలకు వెన్నుముకగా అభివర్ణించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించి బీసీలు ఆయన రుణం తీర్చుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ జేఏసీ అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గత టీడీపీ ప్రభుత్వం బీసీలను ఓటు బ్యాంక్‌గా వాడుకొని వదిలేసిందని, జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 48 ఎమ్మెల్యేలు, 12 ఎంపీ సీట్లు, 5 రాజ్యసభ, 18 ఎమ్మెల్సీలు బీసీలకు ఇచ్చి బీసీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. బీసీలందరూ ఐక్యతగా వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలన్నారు. నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను ఎంపిక చేయడం చారిత్రాత్మక నిర్ణయమని, బీసీల బలం నిరూపించే సమయం ఆసన్నమైందన్నారు. అనిల్‌కుమార్ యాదవ్‌ను, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జేఏసీ నాయకులు ఖాశీం పీరా, బి. శ్రీనివాస్‌సింగ్, రావూరి వెంకట కోటేశ్వరరావు, గంజి వాసు, వార్డు కౌన్సిలర్ షకీలా దస్తగిరి, సుతారం గోవిందాచారి, చల్లా రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

వసతులు కల్పించకుంటే చర్యలు తప్పవు

యడ్లపాడు: వేసవిలో ఉపాధి పనులకు వచ్చే కూలీలకు విధిగా వసతుల కల్పన చేయాలని..ఆ విషయంలో అలక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవంటూ జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ జె.జోసఫ్‌కుమార్ హెచ్చరించారు. యడ్లపాడు మండలంలోని వంకాయలపాడు గ్రామాన్ని స్థానిక అధికారులతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. గ్రామంలోని దేవాదాయ మాన్యంలో రూ.62 వేలతో 5.5 సైజుల్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఫారంపాండ్‌ను పరిశీలించారు. ఉపాధి కూలీల రిజిస్టర్లు, హాజరైన వారి సంఖ్యను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీడీ జోసఫ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఫారంపాండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. వ్యవసాయ పనులు ముగిసినందున. ఉపాధి పనులకు హాజరయ్యే వేతనదారులు రోజురోజుకు పెరుగుతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం 2292 చోట్ల రోజుకు సుమారు 1.14 లక్షల మంది కూలీలు ఉపాధి పనులకు రావడం విశేషమన్నారు. పథకం పనులకు వచ్చే కూలీలకు వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున తప్పనిసరిగా పని ప్రదేశంలో నీడ, తాగునీరు, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అలా ఏర్పాటు చేయని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని మండలాల్లోనూ ఫారంపాండ్ల లక్ష్యాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

దాతల చేయూత

బొల్లాపల్లి: ఐసీడీఎస్ ప్రాజెక్టు మండలంలోని మేళ్లవాగు సెక్టారు పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలకు ఉచితంగా కూలింగ్ క్యాన్లు శనివారం అందజేశారు.అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసరావు 19 అంగన్ వాడీ కేంద్రాలకు సుమారు రూ.10 వేల ఖరీదు చేసే క్యాన్లు ప్రాజెక్టు సీడీపీఓ బి.అరుణ చేతుల మీదుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. వేసవిలో చిన్నారుల చల్లటి మంచినీరు అందించే ఉద్దేశ్యంతో క్యాన్లు ఉపయోగకరమని సీడీపీఓ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోధ్యాయులు రామ కోటేశ్వరావు పాల్గొన్నారు.

● సంక్షేమం గెలవాలి



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుమార్తె మణికుమారి మండల కేంద్రమైన శావల్యాపురంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. అలాగే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

–శావల్యాపురం

● వైఎస్సార్ సీపీ మీ పార్టీ



పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం నిరంతరం శ్రమించిన వైఎస్సార్ సీపీని గుర్తుంచుకొని ఆ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం 25వ వార్డు పెద్దచెరువులో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం గురించి వివరించే కరపత్రాన్ని ఓటర్లకు అందజేసి మద్దతు కోరారు. కార్యక్రమంలో పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు అచ్చిశివకోటి, వార్డు ఇన్‌చార్జి ఏరువ కోటిరెడ్డి, నాయకులు షేక్ మాబు, పిట్టల కోటేశ్వరరావు, చిన్నబాబు, అంజిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

–నరసరావుపేట

● పేదల ఎజెండా.. జగనన్న జెండా



తమ కాలనీ ఏర్పడి 25 ఏళ్ల దాటిందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే 300 మందికి పైగా ఇంటి నివేశన స్థలాలు పొందారంటూ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్‌నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మాట్లాడుతూ, తమ కాలనీ 2, 3 వార్డుల పరిధిలో ఉందని, 11 ఎకరాలు, 4 ఎకరాలు కలిపి 850 గృహాలకు పైగా ఉన్నాయని, కాలనీ ఏర్పడిన నాటి నుండి గత ప్రభుత్వ హయాం వరకూ ఏనాడూ పేదలకు సెంటు స్థలం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. జగనన్న హయాంలో తమకు ఇళ్ల స్థలాలు వచ్చాయని, ఆయన ఋణం తీర్చుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు.

–నాదెండ్ల

ఎత్తిపోతల పథకం నిర్మించి తీరుతాం

- ● వైఎస్సార్ సీపీ హయాంలోనే సాధ్యం
- ● శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి కేంద్రంలో అనుమతి తీసుకొచ్చామని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. మండలంలోని చక్రాయపాలెం, హనుమాపురం, మర్రిపాలెం, సరికొండపాలెం, తండా, వడ్డెగుంట, మూగచింతలపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో వరికపూడిశెల ప్రాజెక్టు శంకుస్థాపనలకే పరిమితమైందని ఇది ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో కేంద్ర స్థాయిలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అనుమతి తీసుకొచ్చి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగనన్న భూమిపూజ చేశారని తెలిపారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని బొల్లాపల్లి, వెల్దుర్తి, మాచర్ల,



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

దుర్గి, పుల్లలచెరువు మండలాల్లో తాగు,సాగునీటికి పుష్కలంగా నీరందించి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీలో ఎంపీగా గెలిచి పార్టీ మారిన లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రాజెక్టు అనుమతి వ్యక్తిగతంగా తానే తెచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, పార్లమెంటు పరిధిలోని ప్రజలందరికీ ఈ విషయం అవగతమైందన్నారు. ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని తెలిపారు. పరిపాలనలో సంక్షేమం దిశగా అడుగులేస్తున్న జగనన్న ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలన్నారు. నవరత్న పథకాలు ప్రతీఇంట అందాయని గుర్తు చేశారు. పార్టీ, కులం, మతం వర్గ భేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీలోకి చేరికలు



మర్రిపాలెం, సరికొండపాలెం నుంచి చేరిన కుటుంబాలకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బొల్లా గిరిబాబు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన నేతలు

బొల్లాపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పట్ల ఆకర్షితులై పలు కుటుంబాలు కూటమి నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. మండలంలోని మర్రిపాలెం, సరికొండపాలెం గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన వారు వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. దోమలగుండం గ్రామానికి చెందిన మరో 10 కుటుంబాల వారికి పార్టీ యువనేత బొల్లా గిరిబాబు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలోకి చేరిన ప్రతికుటుంబానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో సామాజిక న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం ఉంటుందని, జగనన్న నవరత్నాల్లో పేదల అభ్యున్నతికి, అభివృద్ధికి దోహదపడ్డాయని ఈ మేరకు వైఎస్సార్ సీపీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురప్పనాయుడుపాలెం వాసుల చేరిక

వినుకొండ(నూజెండ్ల): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూజెండ్ల మండలం గురప్పనాయుడుపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ యువ నాయకులు బొల్లా గిరిబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



పార్టీలో చేరినవారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికిన గిరిబాబు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరికలు పెరిగాయన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మరో 50 కుటుంబాల చేరిక

వినుకొండ (నూజెండ్ల): వైఎస్సార్ సీపీలో చేరే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, వైఎస్సార్ సీపీ యువ నాయకులు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు గిరిబాబు పేర్కొన్నారు. వినుకొండ నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి 50 కుటుంబాలు శనివారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగారి సహకారంతో, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ ప్రాంతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తాం

పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కు తెలిపిన సత్తెనపల్లి నాయకులు

నరసరావుపేట: వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యునిగా డాక్టర్ పి.అనీల్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి అంబటి రాంబాబు విజయానికి కృషిచేస్తామని సత్తెనపల్లి నియోజకవర్గ దళిత నాయకులు హామీ ఇచ్చారు. శనివారం స్థానిక పార్లమెంటు కార్యాలయంలో డాక్టర్ పి.అనీల్‌ను నియోజకవర్గ దళిత నాయకులు కలిసి రాజకీయ పరిస్థితిని వివరించారు. తమకు సహకారం అందజేయాలని కోరారు. అలాగే సత్తెనపల్లి పట్టణంలోని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, మార్కెట్ యార్డు ఛైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు కలిసి చర్చలు నిర్వహించారు. అనీల్‌కు మద్దతు ప్రకటించి విజయం కోసం కృషిచేస్తామని పేర్కొన్నారు. కలిసిన వారిలో మార్కెట్ యార్డు ఛైర్మన్ పెండెం బాబురావు, ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్క శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కోడి రెక్క దేవదాస్, రెంటపాళ్ళ గ్రామ సర్పంచ్ కుల ముత్తయ్య, మాజీ



నరసరావుపేటలో డాక్టర్ పి.అనీల్‌ను కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు

ఎంపీటీసీ కాశీమాల ఓబయ్య, కొమేరపూడి మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ పౌలు, ముప్పాళ్ళ మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చావా రమేష్, సీనియర్ నాయకులు జూపల్లి పాల్, కాటు మాల ప్రభాకర్‌రావు, పల్లెగాబ్రియేలు, నేలటూరి కోటేశ్వరరావు, జడప్రసాద్, పెద్దింటి నాగేశ్వరరావు, గొల్లపల్లి నాగేశ్వరరావు , చిలకా నాగేశ్వరరావు, గంజి మాల రాజా. వినోద్, పెండెం హరిబాబు, గొల్లపల్లి ఇశ్రాయేలు, చిలకా క్రాంతి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

- ● నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- ● పెట్లూరివారిపాలెంలో ఎన్నికల ప్రచారం

నరసరావుపేట రూరల్: వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలోని పలువురు నాయకుల ఇళ్లకు వెళ్లి వారి మద్దతును కోరారు. మీకు అండగా ఉంటానని, పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనీల్‌కుమార్‌తో పాటు తన విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల కిరణ్, మాజీ సర్పంచు చల్లా నారపరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి



నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ గోపిరెడ్డి

నాయకులు కలసికట్టుగా ముందుకుసాగాలి



డాక్టర్ బ్రహ్మారెడ్డి గృహంలో వార్డు నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి



ప్రకాష్‌నగర్‌లో మారూరిని కలిసిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి

నాయకులకు సూచించిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం పర్యటించారు. సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి గృహంలో 19వ వార్డు నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు బలమైన పార్టీలు కూటమిగా పోటీకి వస్తున్నందున అలసత్వం వహించకుండా నాయకులు అందరూ కలిసికట్టుగా బాధ్యతగా పనిచేయాలని కోరారు. గతంలో మాదిరిగానే వార్డులో భారీ మెజార్టీ తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రకాష్‌నగర్ ప్రవళిక టవర్స్‌లో నివాసం ఉంటున్న మారూరి రామలింగారెడ్డి గృహంలో ఆయనను డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డితో కలిసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఐయం.స్వామి, రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్, నాయకులు కామిరెడ్డి నర్సిరెడ్డి, కొమ్మసాని కమలాకర రెడ్డి, కాపులపల్లి ఆదిరెడ్డి, చల్లా నారపరెడ్డి, అలీమ్‌భాయ్, సాని కొమ్ము రమణారెడ్డి, పొలిమేర వెంకట్‌రెడ్డి, వేముల శివ, బత్తుల రవివర్మ, శ్రీనివాస్‌రెడ్డి, హాలీవుడ్ రఘు, దొడ్డా బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల తలరాతలు మార్చేలా జగనన్న పాలన

- ● వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- ● చిలకలూరిపేట ఏడో వార్డులో ఎన్నికల ప్రచారం

చిలకలూరిపేట: పేదల తలరాతలు మార్చే పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఏడోవార్డులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుకు విచ్చేసిన కావటిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి సాదరంగా ఆహ్వానించారు. కృష్ణారెడ్డి డొంక, కుమ్మరకాలనీ, వెంగళరెడ్డి నగర్, పాతసంత బజారు, మున్సిపల్ ఆఫీసు సమీప ప్రాంతాల్లో ఉన్న ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ స్థానికుల నుంచి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ సీఎం జగన్ రూపొందించి రాష్ట్రంలో పారదర్శకంగా అమలు చేస్తున్న నవరత్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారి కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతిని సాధిస్తున్నాయన్నారు. పార్టీల ప్రమేయం లేకుండా వివక్ష చూపకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను నేరుగా వర్తింప జేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం జగనన్నకు



చిన్నారితో కలసి జేజేలు పలుకుతున్న కావటి మనోహర్ నాయుడు

జేజేలు పలుకుతున్న విషయాలను ప్రజలకు వివరించారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి రెండింటిని రెండు కళ్లుగా చేసుకుని పాలన కొనసాగిస్తున్న జగన్‌ను మరోమారు దీవించాలని కోరారు. ఏడో వార్డు పరిధిలో జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అంది ఆయా కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. వార్డు పరిధిలో రూ.16,34,81,969 అభివృద్ధి జరిగిందన్నారు. ఇందులో డీబీటీ కింద వార్డులోని 3877 మందికి రూ.11,57,15,828 మందికి లబ్ధి నేరుగా తమ ప్రభుత్వంలో అందాయన్నారు. ఇవి గాక నాన్‌డీబీటీ కింద 1587 వార్డుకు రూ.4,77,66,141 కోట్లు వెచ్చించనట్లు చెప్పారు. ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు తోట రాజేంద్రప్రసాద్, మద్దిరాల విశ్వనాథం, బొల్లెద్దు చిన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు తలహాఖాన్, పార్టీ వివిధ విభాగాల నాయకులు, కౌన్సిలర్లు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డుల్లో వైఎస్సార్ సీపీ నాయకుల విస్తృత ప్రచారం



నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ డాక్టర్ల బృందం శనివారం పట్టణంలోని మూడోవార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏవీవీ రామలింగారెడ్డి, రెడ్‌క్రాసు సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేజే మోహన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. వార్డు నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని, ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. అలాగే పలు వార్డుల్లో వార్డు ఇన్‌చార్జీలు, నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఎనిమిది, 11, 13వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. డాక్టర్లు మేకల చంద్రకిరణ్, జహీర్ అబ్బాస్, ప్రదీప్‌రెడ్డి, నాయకులు షేక్ కరిముల్లా, షేక్ ఖాజా, మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, షేక్ మస్తాన్‌వలి, జిల్లా కోశాధికారి ఎన్‌కే ఆంజనేయులు, సయ్యద్ ఖాజా పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తతోనే ప్రమాదాల నివారణ

జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్



నరసరావుపేట ఈస్ట్: ముందు జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా అగ్నిమాపక శాఖాధికారి ఎస్.శ్రీధర్ తెలిపారు. అగ్నిమాపకశాఖ వారోత్సవాలలో భాగంగా శనివారం పెద చెరువులోని అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గ్యాస్, పెట్రోల్ బంక్‌లు, సినిమాహాళ్లు, బైక్ షోరూంలు తదితర సంస్థల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ, చిన్న అజాగ్రత్త వల్ల చోటు చేసుకొనే అగ్ని ప్రమాదాలు కోట్లాది రూపాయల ఆస్తి నష్టానికి కారణమవుతాయని తెలిపారు. కష్టించి కూడబెట్టుకున్న సంపద కళ్ల ముందే బూడిదవుతున్నా కాపాడుకోలేని పరిస్థితులు నెలకొంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించే పరిస్థితులు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఫైర్ సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఎం.వి.సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపకవారోత్సవాలు



చిలకలూరిపేటటౌన్: అప్రమత్తతోనే అగ్నిప్రమాదాలను నివారించుకోవచ్చని చిలకలూరిపేట ఫైర్ ఆఫీసర్ ఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రంలో శనివారం నిర్వహించారు. వేసవిలో వంటింట్లో జరిగే సిలిండర్ లీకులు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల వల్ల జరిగే అగ్నిప్రమాదాలు, వాటి నివారణకు ముందస్తుగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై అవగాహ కల్పించారు. అక్కడే ప్రమాదాలు జరిగే క్రమం, వాటిని ధైర్యంగా నిలుపుదల చేసే ప్రక్రియలపై డెమో చేసి చూపించారు. అగ్నిమాపక పరికరాల స్టాల్స్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు వాటి ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ జీవీ ఆంజనేయులు, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.